బాలాపూర్ గణనాథుడికి భక్తుల తాకిడి

బాలాపూర్ గణనాథుని నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న రంగారెడ్డి కలెక్టర్ శశాంక్

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద టూరిజం విభాగం తరపున బోట్‌తో అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్లు

బడంగ్‌పేట, సెప్టెంబర్16 : బాలాపూర్ గణనాథుడిని దర్శించుకోవడానికి చివరి రోజు కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. రోజు 70వేల మందిపై చిలుకు స్వామి వారిని దర్శించుకుంటున్నారని ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, శశిధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 5:30 గంటలకు గణనాథునికి పూజలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రధాన కుడలికి గణనాథుడు వచ్చిన తర్వాత 9:15 గంటలకు లడ్డూ వేలం పాట మొదలు అవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. వేలం కాగానే శోభాయాత్ర ప్రారంభం అవుతుందని, చాంద్రాయణ గుట్ట, పలక్‌నుమా, శాలిబండ, చార్మినార్, అఫ్జల్‌గంజ్, మోజాంజాహి మార్కెట్, నాంపల్లి మీదగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే డీజీపీ జితేందర్, సీపీలు సీవీ ఆనంద్, సుధార్ బాబు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రాపాలి, రంగారెడ్డి కలెక్టర్ శశాంక్ ఏర్పాట్లను పరిశీలించారని వారు పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ శశాంక్ మరోసారి బాలాపూర్ గణనాథుని నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించారు.

సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనానికి సర్వం సిద్ధం

ఎల్బీనగర్, సెప్టెంబర్ 16 : సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్ద వినాయక నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బండ్‌పై బారికేడ్‌లు ఏర్పాటు చేసి వన్‌వే పాటిస్తారు. శంకేశ్వర్ బజార్ గుండా బండ్‌పైకి తెచ్చి నిమజ్జనం అనంతరం సరూర్‌నగర్ గుండా వెలుపలికి వెళ్లాల్సి ఉంటుంది. క్రేన్‌ల ఏర్పాటుతో పాటుగా జీహెచ్ఎంసీ , జలమండలి, పోలీస్ విభాగాల కంట్రోల్ రూంలతో పాటుగా మెడికల్ విభాగం క్యాంపు అందుబాటులో ఉంటుంది. టూరిజం విభాగం తరపున బోట్లతో పర్యవేక్షణతో పాటుగా గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారు. ఆర్ అండ్ బీ శాఖ వారు బారికేడ్ల నిర్మాణం చేయగా, నిరంతర విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

600 మందితో బందోబస్తు.. సీసీ కెమెరాల నిఘా

ఎల్బీనగర్‌జోన్ వ్యాప్తంగా 600 మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఎల్బీనగర్ సబ్‌డివిజన్ పోలీసులతో పాటుగా అదనంగా ఒక డీసీపీతో పాటుగా, 4 ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో పాటుగా ఎస్సైలు భద్రతను పర్యవేక్షించనున్నారు. నిఘా కోసం 55 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

సామూహిక నిమజ్జనం కోసం 8 క్రేన్లు.. మూడు షిఫ్ట్‌ల్లో సిబ్బంది

మినీ ట్యాంక్‌బండ్‌పై 8 క్రేన్లు అందుబాటులో ఉంటాయి. సిబ్బంది మూడు షిఫ్టులుగా 24 గంటలు విధులు నిర్వహిస్తారు. పది మంది గజ ఈతగాళ్లు, రెండు బోట్లు అందుబాటులో ఉంటాయి. వైద్య, ఆరోగ్య శాఖ శిభిరంతో పాటుగా వచ్చే భక్తుల కోసం జలమండలి వారు నీటి సదుపాయం కల్పిస్తున్నారు.

మోహన్ నగర్ శృంగేరి కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుడికి పూజలు చేసిన కార్పొరేటర్ పవన్‌కుమార్

బడంగ్‌పేట్ అన్నపూర్ణ కాలనీలో మారుతీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

మోహన్‌నగర్ బాలాజీ కాలనీలో తిరంగా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మట్టి గణనాథుడికి పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ వజీర్‌ప్రకాశ్ గౌడ్

మోహన్‌నగర్ సీటీఓ కాలనీ గణనాథుడి నిమజ్జనంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, వరుణ్ చంద్ర, చేతన్, నితిన్, నిహార్

- ఎల్బీనగర్

గడ్డిఅన్నారం గౌడ బస్తీ గణేశ్ ఉత్సవ సమితి పూజలు, అన్నదాన కార్యక్రమానికి హాజరైన మూసారాంబాగ్, సైదాబాద్ కార్పొరేటర్లు బి.భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి దంపతులు, కొత్తకాపు అరుణ, ఉత్సవ సమితి సభ్యులు

- మలక్‌పేట

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని మనోహర్ నగర్ కాలనీలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ గౌడ్, మాణిక్ రెడ్డి, కాలనీవాసులు

- సైదాబాద్

ఆర్మేపురం : వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా గణపతి 37వ నవరాత్రి మహోత్సవానికి విచ్చేసిన టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి

బాలాపూర్‌లో చివరి కావడంతో గణనాథుని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జనం

విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలి

సరూర్‌నగర్ డివిజన్ పంజాల అనీల్ కుమార్ ఉమామహేశ్వర విజయదుర్గ ఆలయంలో నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో ఉత్సవాల చివరిరోజు సినీ డైరెక్టర్, ప్రొడ్యూషర్ ఎస్వీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పూజలు చేసి, లడ్డూ వేలం పాటలో పాల్గొన్నారు. లడ్డూని కొలగరి సాయినాథ్ దక్కించుకుని, కృష్ణ – రజిత చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంటూరి అంకిరెడ్డి, ప్రెసిడెంట్ గోవర్ధన్‌రెడ్డి, విగ్రహదాత శ్రీకాంత్, కమిటీ సభ్యులు రిషి పాల్గొన్నారు. – ఆర్మేపురం



శాతావాహననగర్ కాలనీ వనస్థలిపురంలో వీ4యూ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఓబీఆర్ కుమార్, సత్యానగర్ కాలనీ ప్రెసిడెంట్, విక్రమ్, మనీష్, రాహుల్, మనోహర్, రామకృష్ణ, నాగరాజ్, శివ, అభి, రఫత్, సాకేత్, సందీప్

బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

నాగోలు అరుణోదయ నగర్‌లో దివ్యతేజ అపార్ట్‌మెంట్‌లో పూజలు చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు ఎలప్ప, మధుసూదన్ గౌడ్, చంద్రగిరి రమేశ్ గౌడ్ , లావణ్య , యాదగిరిరావు, సుధాకర్‌రెడ్డి, శృతివీణ

వినాయకుడికి మంత్రి తుమ్మల పూజలు

గణేశ్ ఉత్సవాల సందర్భంగా బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని క్రిస్టల్ విల్లాస్‌లోని వినాయకుడికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, ధన్‌రాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ రెడ్డి, సామ జయశంకర్‌గౌడ్, సత్యనారాయణ, అంజిరెడ్డి పాల్గొన్నారు. - వనస్థలిపురం

చంపాపేట, సెప్టెంబర్ 16 : కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో విజయ వినాయక స్వామిని నిమజ్జనం చేశారు. వేదపండితులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఇంజాపూర్ చెరువులో స్వామివారి నిమజ్జనం చేపట్టేందుకు భక్తులతో తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, మాజీ ధర్మకర్త చాతిరి మధుసాగర్, ఆలయ సిబ్బంది వెంకటయ్య పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్, గాయత్రి మెస్ బుజ్జినాయుడు ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కార్యదర్శి ఉదయ్, సభ్యులు రాకేశ్, రాజా, సచిన్, సుబ్బారావు

గాయత్రినగర్ ఫేజ్4 అసోసియేషన్ లడ్డూ వేలం పాటలో రూ.1.36లక్షలు పలికింది. కాలనీకి చెందిన తుపాకి రవి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు లడ్డూను అందజేశారు.

- వనస్థలిపురం

శ్రీలక్ష్మీ హాండ్లూం టెక్స్‌టైల్, జ్యూవెల్లరీ షాపింగ్ కాంప్లెక్స్ వినాయక లడ్డూను రూ.2,90,115కు దక్కించుకున్న శ్రీకృపా మార్కెట్(మలక్‌పేట గంజ్) హోల్‌సేల్ అండ్ రిటైల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కా చంద్రమోహన్

- మలక్‌పేట

మలక్‌పేటలోని హరిహర మైసమ్మ క్షేత్రంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను 60 వేల రూపాయలకు దక్కించుకున్న కృతిప్రీతిని అభినందిస్తున్న అలయ అర్చకులు, కమిటీ ప్రతినిధులు, భక్తులు

- సైదాబాద్

రాక్‌టౌన్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూను రూ.3,10,116 లక్షలకు సొంతం చేసుకున్న తుమ్మలపల్లి ప్రసన్న, మణిపాల్ రెడ్డి దంపతులు, చిత్రంలో కాలనీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి

- మన్సూరాబాద్

వినాయక్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూను రూ. 2.41 లక్షలకు సొంతం చేసుకున్న కాలనీకి చెందిన ఆవుల సత్యనారాయణ, చిత్రంలో కాలనీ అధ్యక్షుడు కల్యాణ్ శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జెట్టా మహేశ్వర్, బద్దం లక్ష్మణ్ గౌడ్, యాదయ్య గౌడ్, మన్నె పురుషోత్తం, బాతుల శ్రీనివాస్‌గౌడ్

- మన్సూరాబాద్

ఆదిత్యనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో వినాయకుడి వద్ద లడ్డూ వేలం పాటలో పాల్గొన్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ టి. మోహన్‌రెడ్డి, చైర్‌పర్సన్ టి. సంతోషికుమారి

- మన్సూరాబాద్

మన్సూరాబాద్ ప్రెస్‌కాలనీలో ప్రెస్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోని వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న అధ్యక్షుడు యాదగిరి యాదవ్, ప్రధానకార్యదర్శి సుభాష్

కందుకూరులో లడ్డూను దక్కించుకున్న రాంరెడ్డి

దాసర్లపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను, బీఆర్ఎస్ నాయకులు జంబుల కురుణాకర్‌రెడ్డిని సన్మానించారు.

- కందుకూరు



బైరాగిగూడలో.. శ్రీకాంత్ ముదిరాజ్

కందుకూరు : వేలం వేస్తున్న యూత్ నిర్వాహకులు

బొజ్జ గణపయ్యను నిమజ్జనానికి తరలిస్తున్న చిన్నారులు

కందుకూరు, సెప్టెంబర్ 16 : కందుకూరులోని శ్రీచెన్నకేశవ ఆలయం వద్ద వినాయకుడి లడ్డూను వేలం పాటలో అదే గ్రామానికి చెందిన సురుసాని రాంరెడ్డి, రూ.1,08,000కు కైవసం చేసుకున్నారు. బైరాగిగూడలో శ్రీ లక్ష్మీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూను వేలంవేయగా కటికల శ్రీకాంత్ ముదిరాజ్ రూ.2 లక్షలకు కైవసం చేసుకున్నారు. ఎలిమినేటి దేవేందర్, సంజీవ, కటికల శంకరయ్య, మండల సత్యనారాయణ, నాగేశ్, పలుస నాగేశ్, శివప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.రూ. 200లకే నవతరం యూత్ సభ్యులకు అదృష్టం కలిసివచ్చింది. లడ్డూ కోసం రూ. 200ల చొప్పున టోకెన్‌ను విక్రయించారు. లక్కీడిప్ ద్వారా విజేతను ఎంపిక చేయగా, బేగరికంచెకు చెందిన ఢిల్లీ కృష్ణ ముదిరాజ్‌కు అదృష్టం వరించింది. దాసర్లపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆమెను, బీఆర్ఎస్ నాయకులు జంబుల కురుణాకర్‌రెడ్డిని సన్మానించారు.

హోమం నిర్వహిస్తున్న వినాయక రావు దంపతులు

కందుకూరు : కరుణాకర్‌రెడ్డి సన్మానిస్తున్న మండప నిర్వాహకులు

'ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి'

దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన డిగ్రీ విద్యార్థినుల స్నాతకోత్సవ కార్యక్రమంలో పట్టాలు అందుకున్న విద్యార్థినులతో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి

మలక్‌పేట, సెప్టెంబర్ 16 : ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే దేనినైనా సాధిస్తారని నోబుల్, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించిన డిగ్రీ విద్యార్థినుల స్నాతకోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 50 మందికి స్నాతకోత్సవ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజురెడ్డి మాట్లాడుతూ.. పట్టుదలతో కృషిచేస్తే దేనినైనా సాధించవచ్చునని అన్నారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సీనియర్లు జూనియర్లకు సాంస్కృతిక ప్రదర్శనలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో నోబుల్, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ చిన్నారెడ్డి, కార్యదర్శి, కరస్పాండెంట్ సీతారాంరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవానికి తరలిరండి

సైదాబాద్, సెప్టెంబర్ 16 : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న విమోచన దినోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిజాం రజాకార్ల రాక్షస పాలన నుంచి తెలంగాణ విమోచన కల్పించడానికి సర్వంత్యాగం చేసిన తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ, వారి వీరగాథలను నెమరు వేసుకుంటూ జరిగే సభను జయప్రదం చేయటానికి భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పేర్కొన్నారు.